సోమవారం 29-4-2024

# ముందడుగు దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 319, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD


మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయ్యొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

# ఆర్ఎస్ఎస్ ఎప్పుడు రిజర్వేషన్లు వ్యతిరేకించదు

## వివక్ష ఉన్నంత కాలం రిజర్వేషన్లు ఉంటాయి ● ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

**ముందడుగు హైదరాబాద్:**



రిజర్వేషన్లకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఎప్పుడూ వ్యతిరేకం కాదని ఆ సంస్థ అధ్యక్షుడు మోహన్ భగవత్ ఆదివారం అన్నారు. కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని సంఘ్ పరివార్ ఎప్పుడూ వ్యతిరేకించలేదని చెప్పారు. ఒక విద్యాసంస్థలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్లు అవసరమైనంత కాలం వాటిని పొడగించాలని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్లపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య జరుగుతున్న మాటల యుద్ధం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజంలో వివక్ష ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ గతేడాది నాగ్‌పూర్‌లో చెప్పారు. సమాజంలో వివక్ష కనిపించకపోయినా, వివక్ష ఉందని ఆయన అన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మళ్లీ అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని, రిజర్వేషన్లను తీసేస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, దీనికి ధీటుగా బీజేపీ బదులిస్తూ.. రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మళ్లీ తిరిగి వచ్చినా కూడా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరని ప్రధాని మోడీ ఇటీవల అన్నారు. మరోవైపు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్లలో ముస్లింకోటా ఇవ్వడం వివాదాస్పదమైంది. దీనిని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు రాజ్యాంగం వ్యతిరేకమని చెప్పింది.



# కొండ ప్రాంత చిన్నారుల్లో ఎదుగుదల లోపం

- ఐదేండ్ల లోపు వయసున్న బాలలపై పరిశోధన
- 36 శాతం లోపం ఉన్నట్టు గుర్తించిన పరిశోధకులు

**ముందడుగు జాతీయం:**

కొండ ప్రాంతాల్లో జీవిస్తున్న భారత్ చిన్నారుల్లో ఎదుగుదల లోపం ఉన్నట్టు ఒక అధ్యయనంలో వెల్లడైంది. నివసిస్తున్న ప్రాంతం ఎత్తు ఎంత ఎక్కువైతే వీరిలో ఈ ముప్పు అంతే ఎక్కువ ఉంటున్నట్టు తేలింది. ఐదేండ్ల లోపు వయసున్న 1.65 లక్షల మంది బాలల డాటాపై పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇందులో 2015 - 16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డాటా కూడా ఉంది. ఈ వివరాలు బ్రిటిష్ మెడికల్ జర్నల్ మిగతా 2లో

# హాస్టళ్లలో నీళ్లు రాక.. రోడ్డెక్కిన విద్యార్థినులు

## ఉస్మానియా యూనివర్శిటీలో తీవ్ర నీటి కొరత



**ముందడుగు హైదరాబాద్:**

ఉస్మానియా యూనివర్శిటీలో నీటి కొరత సమస్య ఏర్పడింది. ఓయూలోని హాస్టళ్లలో నీళ్లు రాక.. విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని వార్డెన్లకు చెప్పినా, మిగతా 2లో


# త్వరలో వందే భారత్ మెట్రో రైళ్లు

## ఈ ఏడాది జూలైలో ట్రయల్ రన్



**ముందడుగు ఢిల్లీ:**

దేశంలో వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇప్పుడు తాజాగా వందే భారత్ మెట్రో రైలును సైతం ప్రారంభించేందుకు రైల్వేశాఖ యోచిస్తున్నది. ఇంట్రా సిటీ రవాణాలో విప్లవాత్మకంగా మార్పులు తీసుకురావాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రాజెక్టు సీనియర్ అధికారి తెలిపారు. వందే మెట్రో కోసం అన్ని సన్నాహాలు కొనసాగుతున్నాయని.. ఈ ఏడాది జూలైలో ట్రయల్ రన్ నిర్వహించబోతున్నట్లు అధికారి పేర్కొన్నారు. తద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు ప్రయాణికులకు అందించవచ్చని అధికారులు పేర్కొన్నారు. రైలు క్షణాల్లోనే అధిక వేగాన్ని అందుకోవడం, తక్కువ సమయంలో ఎక్కువ స్టాప్‌లను కవర్ చేసేలా అత్యాధునిక మిగతా 2లో



టైటానిక్ ప్రయాణీకుడి గోల్డ్ వాచ్ రూ.12కోట్లు

03



ఓటు కోసం లక్షలు ఖర్చు పెట్టుకొని వచ్చారు

04

ముందడుగు
సోమవారం, 29-4-2024, హైదరాబాద్

# ప్రాణ స్నేహితుడిని హత్య చేయించిన క్వార్టర్

## క్వార్టర్ ఇవ్వలేదని కారణంతోనే దారుణం

**ముందడుగు ప్రకాశం:**

మద్యపానం ఎంత ప్రమాదకరమో, అది ఎంత హాని చేస్తుందో తెలియజేసే ఘటన ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది. స్నేహంగా ఉండే ఇద్దరు స్నేహితులను ఒక్క క్వార్టర్ బాటిల్ వేరుచేసింది. అప్పటి దాకా వారి మధ్యన ఉన్న స్నేహాన్ని మరిచిపోయేలా చేసింది. స్నేహితుల మధ్య గొడవకు కారణమై.. చివరకు ఓ హత్యకు దారితీసింది. ఈ ఘటన ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో గురువారం జరగ్గా.. పోలీసులు కేసును చేధించారు. హత్య వెనుక ఉన్న అసలు కారణాన్ని కనిపెట్టారు. పోలీసులు వివరాల ప్రకారం.. యర్రగొండపాలెనికి చెందిన వెలగల శ్రీనివాసులు, ఓరుగంటి రాజేష్ అనే ఇద్దరు స్నేహితులు. ఇద్దరూ కూడా మద్యానికి బానిసలుగా మారిపోయారు. ఇక ఏప్రిల్ 25వ తేదీ ఉదయం శ్రీనివాసులు.. మద్యం తాగేందుకు



రెండు క్వార్టర్ బాటిళ్లు తెచ్చుకున్నాడు. ఇది గమనించిన రాజేష్.. అందులో ఒకటి తనకు ఇవ్వాల్సిందిగా కోరాడు. అయితే అందుకు శ్రీనివాసులు ఒప్పుకోలేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవ తలెత్తగా.. ఆవేశంలో శ్రీనివాసులు రాజేష్ మీద చేయి చేసుకున్నాడు. దీంతో ఇద్దరు స్నేహితులు విడిపోయారు.

శ్రీనివాసులు తనపై చేయి చేసుకున్న విషయాన్ని మనసులో పెట్టుకున్న రాజేష్.. ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని భావించాడు. అదే రోజు రాత్రి ఒకటిన్నర సమయంలో శ్రీనివాసులు నిద్రపోయే చోటుకు చేరుకున్నాడు. శ్రీనివాసులు నిద్రపోతున్న సంగతిని గమనించి.. తనవెంట తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో శ్రీనివాసులుపై దాడి చేశాడు. అనంతరం చనిపోయాడని నిర్ధారించుకుని ఇనుపరాడ్ అక్కడే పడేసి.. ఘటనాస్థలం నుంచి ఉడాయించాడు. ఉదయాన్ని శ్రీనివాసులు హత్య విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు.. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు విచారణలో స్నేహితుడే హత్య చేశాడని తెలిసి అరెస్ట్ చేశారు.

## కొండ ప్రాంత చిన్నారుల్లో

# ఎదుగుదల లోపం

మొదటిపేజీ తరువాయి

న్యూట్రిషన్, ప్రివెన్షన్ అండ్ హెల్త్‌లో ప్రచురితమయ్యాయి. కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ఐదేండ్ల లోపు పిల్లల్లో ఎదుగుల లోపం 36 శాతం అధికంగా ఉన్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఏడాదిన్నర లోపు వయసున్న వారిలో ఈ ముప్పు 27 శాతం, ఏడాదిన్నర నుంచి ఐదేండ్ల వయసున్న పిల్లల్లో 41 శాతం ఉన్నట్టు తేల్చారు. సముద్ర మట్టానికి వెయ్యి అడుగుల ఎత్తు లోపల నివసిస్తున్న వారితో పోలిస్తే 2 వేల అడుగులు, అంతకంటే ఎక్కువ ఎత్తులో నివసిస్తున్న వారిలో 40 శాతం ముప్పు ఎక్కువ ఉంటున్నట్టు గుర్తించారు. ఎత్తైన ప్రాంతాల్లో నివసించడం వల్ల ఆకలి తక్కువగా ఉండటం, ఆక్సిజన్, పోషకాల శోషణ తక్కువగా ఉండటం, సరైన ఆహారం లభించకపోవడం వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఉంటుందని పరిశోధకులు చెప్తున్నారు.

## త్వరలో వందే భారత్ మెట్రో రైళ్లు

మొదటిపేజీ తరువాయి




టెక్నాలజీతో రైళ్లను తీసుకురాబోతున్నట్లుగా అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఏడాది వందే మెట్రోను ప్రారంభించాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించారు. రెండునెలల్లో ట్రయల్ రన్ ప్రారంభం కానున్నది. అయితే, ఏ మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారనేది తెలియరాలేదు. ప్రతి యూనిట్‌లో నాలుగు కోచ్‌లు ఉంటాయి. కనీసం 12 మెట్రో కోచ్‌లతో రైలును ప్రవేశపెట్టనున్నారు. డిమాండ్ ఆధారంగా 16 కోచ్‌లకు విస్తరించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఏ రూట్‌లో వందే మెట్రోను నడిపించే విషయంపై సైతం కసరత్తు జరుగుతోందని అధికార వర్గాలు వివరించాయి.

## ఒక్క బిడ్డను కంటే

# రూ.63 లక్షలు

- ఉద్యోగులకు ఆఫర్ ఇచ్చిన ఓ కంపెనీ
- ఆసియా దేశాల్లో పెరుగుతున్న వృద్ధ జనాభా




**ముందడుగు జాతీయం:**

ప్రపంచంలోని చాలా దేశాల్లో జనాభా సంఖ్య తగ్గిపోతుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. మన ఇండియాలో ఉన్నప్పటికీ.. ఆ దేశాల్లో ఎక్కువగా ఉంది. ప్రస్తుతం యూరోపియన్ దేశాలతో పాటు పలు ఆసియా దేశాల్లో వృద్ధ జనాభా ఎక్కువగా ఉంది. అక్కడ సంతానోత్పత్తి తక్కువగా ఉండడంతో ఆ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సౌత్ కొరియా అత్యల్ప ఇన్‌ఫెర్టిలిటీ రేట్ 0.78 శాతంగా ఉంది. ఈ ఇన్‌ఫెర్టిలిటీ రేట్ 2025 వరకు మరింత దగ్గే అవకాశం ఉందని అధ్యయనలు చెబుతున్నాయి. దీంతో సౌత్ కొరియా జనాభాను పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఓ కంపెనీ ఒక్క బిడ్డను కంటే రూ.63 లక్షలు చెల్లించేందుకు సిద్ధమైంది. దక్షిణ కొరియాలోని సియోల్‌కు చెందిన బియోంగ్ గ్రూప్ కంపెనీ బిడ్డ పుడితే డబ్బులిస్తామని ప్రకటించింది. ఉద్యోగులకు బిడ్డ పుట్టిన ప్రతిసారి రూ.63 లక్షలు ఇస్తామని పేర్కొంది. డబ్బును నగదు లేదా గృహాల రూపంలో తీసుకొవచ్చి వివరించింది. పిల్లల పెంపకం భారాన్ని తగ్గించేందుకే ఈ ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. జనాభాను పెంచడానికి బియోంగ్ గ్రూప్ ఛైర్మన్ లీ జూంగ్‌కెయున్ అన్నారు. పుట్టిన పిల్లలు ఇబ్బంది పడకుండా ఇప్పటి వరకు 2,70,000 గృహాలను నిర్మించినట్లు తెలిపారు.

## పెంపుడు కుక్క మరణం తట్టుకోలేక

# బాలిక ఆత్మహత్య

**కుక్కపిల్ల చనిపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతి గురైన పాప**



**ముందడుగు హర్యానా:**

చాలామంది పిల్లలు పెంపుడు జంతువులతో ఆడుతూ వారిని ఎంతో ప్రేమగా చూసుకుంటారు. అనుకోకుండా ఏదైనా జరిగి ఆ పెంపుడు జంతువు దూరమైతే పిల్లలు తట్టుకోలేరు. నిద్రాహారాలు కూడా మానేసి ఏడుస్తూ కూర్చుంటారు. వారిని తిరిగి మమూలు మనుషులను చేయడానికి చాలా తిప్పలు పడాల్సి వస్తుంది. తాజాగా హర్యానాకు చెందిన పెంపుడు కుక్క మరణించిన బాధ భరించలేక మరింత తీవ్ర నిర్ణయం తీసుకుంది. దాదాపు ఐదు రోజులుగా నిద్రహారాలు మానేసి ఏడుస్తూ కూర్చున్న బాలిక చివరికి శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూలేని సమయం చూసి ఉరేసుకుని చనిపోయింది. తల్లి, సోదరి కిరాణా సరుకుల కోసం దుకాణానికి వెళ్లి వచ్చే లోపే దారుణానికి పాల్పడింది. మూడు నెలల క్రితం తాము ఒక కుక్కపిల్లను తెచ్చుకున్నామని, దాంతో తమ కూతురుకు మంచి అనుబంధం ఏర్పడిందని, రోజు దానితో ఆడుతుండేదని మృతురాలి తల్లి చెప్పింది. ఐదు రోజుల క్రితం ఆ కుక్కపిల్ల చనిపోవడంతో పాప తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యిందని, ఎప్పుడూ ఏడుస్తూ ముభావంగా కూర్చున్నదని, భోజనం కూడా సరిగా తినలేదని, కానీ ఇంటపని చేస్తుందని తాము ఊహించలేదని ఆమె విలపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హాస్టళ్లలో నీళ్లు రాక..

# రోడ్డెక్కిన విద్యార్థినులు

మొదటిపేజీ తరువాయి

ఇంకెవ్వరికి చెప్పినా పట్టించుకోవటం లేదని.. అమ్మాయిలంతా రోడ్డెక్కారు. అమ్మాయిలన్నప్పుడు ఎన్నో సమస్యలుంటాయని.. కనీస అవసరాలకు కూడా నీళ్లు ఉండట్లేదని అమ్మాయిలు ఆగ్రహంతో ఊగిపోయారు. కనీస అవసరాలకే కాదు.. కనీసం తాగడానికి కూడా నీళ్లు లేవని.. ఈ విషయాన్ని ఎవరికి చెప్పినా.. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా గాలికి వదిలేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సుమారు వెయ్యి మంది ఉన్న హాస్టల్‌కు ఒక్క ట్యాంకర్ పంపించారని.. ఆ నీళ్లతో పూజ చేసుకోవాలా అంటూ ప్రశ్నించారు. ఒక్క ట్యాంకర్ నీళ్లు ఎంత మందికి సరిపెడతారంటూ నిలదీశారు. అమ్మాయిలు రోడ్డు మీదికొచ్చి ఆందోళన చేస్తుండటంతో.. దిగొచ్చిన ఓయూ సిబ్బంది బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఎలాంటి సమస్య రాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం ఓయూలోనే కాదు.. నగరమంతా ఇలాంటి సమస్యే ఉందని.. ఇంకొన్ని ట్యాంకర్లు తెప్పిస్తామంటూ మాట ఇవ్వటంతో.. అమ్మాయిలు ఆందోళన విరమించారు.

ముందడుగు
సోమవారం, 29-4-2024, హైదరాబాద్



# మితిమీరిన కారు వేగం.. భారీ శబ్దంతో హారన్

## ర్యాష్ డ్రైవింగ్‌పై పోలీసుల కేసు నమోదు

**ముందడుగు క్రైం:**

భారీ శబ్దంతో హారన్ కొడుతూ మితిమీరిన వేగంతో డ్రైవింగ్ చేస్తూ సైలెన్సర్లను మార్చిన కారు డ్రైవర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. శనివారం రాత్రి పదిన్నర ప్రాంతంలో జూబ్లీహిల్స్‌లో అత్యంత వేగంతో కారు దూసుకువెళ్లడంతో పాటు భారీ శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తోందని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కారును (టీఎస్ 08జీఎన్6528) అడ్డుకున్నారు. ఈ కారు 2008 మోడల్ హోండా సివిక్ కారు కాగా దాన్ని రీమోడలింగ్ చేయడంతో పాటు సైలెన్సర్లను, డోర్లను మార్చినట్లు గుర్తించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన టోలీచౌకికి చెందిన డ్రైవర్ ఎండీ.అనీస్ ఆదిల్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# టైటానిక్ ప్రయాణీకుడి గోల్డ్ వాచ్ రూ.12కోట్లు

## వేలంలో కొనుగోలు చేసిన ఇద్దరు అమెరికన్లు

**ముందడుగు జాతీయం:**

టైటానిక్ నౌక మునిగిపోయి 112 ఏళ్లు అవుతోంది. అయినా దాని గురించి ప్రపంచం ఇప్పటికి మాట్లాడుకుంటూనే ఉంది. అది మునిగిపోయిన చోట శిథిలాలు చూసేందుకు ప్రత్యేకంగా టూర్ ప్యాకేజ్లూ అందుబాటులోకి వచ్చాయి.

టైటానిక్కి ఎంత క్రేజ్ ఉందో మరోసారి రుజువైంది. ఈ ఓడలో ప్రయాణించిన ఓ సంపన్నుడి పాకెట్ వాచ్ని వేలం వేస్తే 1.46 మిలియన్ డాలర్లు పలికింది. అంటే మన కరెన్సీలో రూ.12 కోట్లపైమాటే. ఇప్పటి వరకూ టైటానిక్కి సంబంధించిన ఏ వస్తువూ ఈ స్థాయిలో ధర పలకలేదు. అప్పట్లో జాన్ జాకోబ్ అస్టర్ అనే ఓ బిజినెస్ మెన్ టైటానిక్లో ప్రయాణించాడు. ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆయన





జేబులో దొరికిన ఈ పాకెట్ వాచ్ వేలం వేయగా అమెరికాకి చెందిన ఇద్దరు వ్యక్తులు కొనుగోలు చేశారు. టైటానిక్ షిప్ మునిగిపోయినప్పుడు ఓ వ్యక్తి వయోలిన్ వాయించాడని చెబుతారు. ఆ వయోలిన్ని వేలం వేయగా అది 1.1 మిలియన్ పౌండ్లకు అమ్ముడుపోయింది. ఇప్పుడు వాచ్ని వేలం వేసిన సంస్థే 2013లో ఈ వయోలిన్ని వేలం వేసింది. అన్ని ఫీజులు ట్యాక్సులు కలుపుకుని గడియారానికి రూ.12 కోట్లు వసూలు చేసినట్టు ఆ సంస్థ వెల్లడించింది.



# వరుడికి 80 ఏళ్లు.. వధువుకి 75 ఏళ్లు

## సంప్రదాయ పద్ధతిలో దంపతులకు మళ్లీ పెళ్లి

**ముందడుగు మహబూబాబాద్:**

వివాహాలు దాదాపుగా 30 ఏళ్ల లోపే జరుగుతాయి. మరికొంతమంది పెళ్లిలో నలభైలలో కూడా జరుగుతాయి. అంతే కాని మరీ 80 ఏండ్ల వయస్సులో ఎవరూ పెళ్లిళ్లు చేసుకోరు. కానీ మహబూబాబాద్‌కు చెందిన ఇద్దరు వృద్ధులు ఎనిమిది పదులు వయస్సులో పెళ్లి చేసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం వస్త్రం తండాకు చెందిన సమిడా నాయక్ వయసు 80 ఏళ్లు. ఆయన 75 ఏళ్ల వయస్సున్న గుగులోతు లాలమ్మను వివాహం చేసుకున్నారు. అయితే ఈ ఇద్దరూ గతంలో కూడా దంపతులే. 70 ఏళ్ల క్రితం వారికి గంధర్వ వివాహం జరిగింది. వారికి నలుగురు కొడుకులు, ఒక బిడ్డ ఉన్నారు. అయితే నాడు గంధర్వ వివాహం చేసుకున్న ఈ దంపతులకు సంప్రదాయ పద్ధతిలో మళ్లీ పెళ్లి జరిపించాలని వారి మనుమలు, మనుమరాలు నిర్ణయించారు. ఆ మేరకు మనుమడు యాకూబ్ పుట్టినరోజు సందర్భంగా వారి తాత, నానమ్మలకు వివాహం జరిపించారు. ఈ వృద్ధ దంపతుల పెళ్లి చూడటానికి తండాలోని జనం అంతా తరలివచ్చారు. కాగా, ఈ పెళ్లికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# రికార్డు స్థాయి ఎండలతో తల్లడిల్లుతున్న బెంగుళూరు

## 8 ఏళ్లలో ఎప్పుడు లేని ఉష్ణోగ్రతలు నమోదు



**ముందడుగు బెంగుళూరు:**

బెంగుళూరు ఒక పక్క నీటి కొరతతో తల్లడిల్లుతుంటే ఇప్పుడు ఎండలు కూడా సతమతం చేస్తున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పటికే వర్షపాతం లేక అక్కడి భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఇప్పుడీ ఎండలకు నీటి కొరత సమస్య మరింత పెరిగే ముప్పు కనిపిస్తోంది. ఏప్రిల్లో అక్కడ సగటున 39.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏప్రిల్ 27న ఈ స్థాయిలో టెంపరేచర్ రికార్డ్ అవడం బెంగళూరు వాసుల్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఐఎండీ శాస్త్రవేత్తల చెబుతున్న వివరాల ప్రకారం... ఎప్పుడూ చల్లగా ఉండే బెంగళూరులో ఎల్నినో ఎఫెక్ట్ తో పాటు వాతావరణ మార్పుల కారణంగా ఎండలు మండిపోతున్నాయని చెపుతున్నారు. గత 8 ఏళ్లలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు ఉష్ణోగ్రతలు రికార్డ్ అవుతున్నాయి. వర్షాలు సరిగా కురవకపోవడాన్ని అతి పెద్ద సవాల్‌గా చూడాలని సైంటిస్టు చెబుతున్నారు. మార్చి 30వ తేదీన సిటీలో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గత ఐదేళ్లలో మార్చిలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదే. 2017 మార్చిలో 37.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యాయి. ఆ తరవాత మళ్లీ ఇప్పుడే నగరం ఉడికిపోతోంది. కర్ణాటకలో చాలా చోట్ల 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. ఆయా ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది.



# స్కై ఫౌండేషన్ 251వ అన్నదాన కార్యక్రమం

**ముందడుగు హైదరాబాద్:** భగ భగ మండుతున్న ఎండ తీవ్రతకు ఇబ్బందిపడుతూ ఆహారం కోసం అలమటిస్తూ ఫుట్ పాతులమీదనే ఆశ్రయం పొందుతున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి ఆహారాన్ని అందించారు. ఎండ తీవ్రతకు చాలా ఇబ్బందులు ఎదురుకొంటున్నారు, ప్రభుత్వం చొరవ చేయించి ఈ అభాగ్యులకు ఆశ్రయం కలిపించాలని స్కై ఫౌండేషన్ విజ్ఞప్తి చేస్తుంది. ఈ 251వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని,స సభ్యులు హరీష్ కుమార్, శుభం తదితరులు పాల్గొన్నారు.

ముందడుగు
సోమవారం, 29-4-2024, హైదరాబాద్

## లక్కీ డ్రా విజేతను ప్రకటించిన శుభ్ కలాష్ సిల్వర్ జ్యూవెలరీ



**ముందడుగు హైదరాబాద్:**

పంజాగుట్టలో ఇటీవల ప్రారంభించిన వెండి ఆభరణాల రంగంలో ప్రసిద్ధి చెందిన శుభ్ కలాష్ సిల్వర్ జ్యువెలరీ, ఇటీవలి లక్కీ డ్రా పోటీలో విజేతను ప్రకటించింది. ఉగాది సందర్భంగా మార్చి 27న శుభ కలాష్ వ్యవస్థాపకులు కౌశిక్ చౌదరి మరియు ధైర్య గోయెల్ "శుభ్ శుర్వత్ గివ్ అవే" పోటీని ప్రారంభించారు. ఈ పోటీలో పాల్గొనేవారికి ₹1,00,000 విలువైన మ్యాచింగ్ చెవిపోగులతో పాటు ఆకర్షణీయమైన విక్టోరియన్ లాంగ్ హరామ్ నెక్లెస్‌ను గెలుచుకునే ఉత్తేజకరమైన అవకాశం అందించబడింది. మోడల్ మరియు ఇన్ఫ్లుయెన్సర్ నిహారిక ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా తీసి విక్టోరియన్ లాంగ్ హరామ్ నెక్లెస్‌ను అందుకున్న అదృష్ట గ్రహీతగా నిరాలీ ధరోడ్‌ను పేరును తన బిల్లు నంబర్(113) ను వెల్లడించారు. ఈ మహత్తరమైన సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని, నిరాలీ ధరోడ్ అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు శుభ కలాష్ వ్యవస్థాపకులు తమ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఓటు కోసం లక్షలు ఖర్చు పెట్టుకొని వచ్చారు

**ఓటు బాధ్యత అంటూ విదేశాల నుంచి వచ్చారు ● మన కోసం, దేశం కోసం ఓటు వేయాలని వెల్లడి**

**ప్రజాస్వామ్యానికి పునాది ఓటు.. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వాలు, సంస్థలు ప్రచారం చేస్తున్నారు. కానీ చాల మంది ఓటు వేయాలంటే తమ బాధ్యత కాదు అనుకుంటున్నారు. మంచి నాయకుడు, మంచి ప్రభుత్వం రావాలంటే ముందు మనం ఓటు వెయ్యాలి. మనకు ఎవ్వరు నచ్చకున్నా కనీసం నోటాకైనా ఓటు వేయాలి. పోలింగ్ రోజు ఇంట్లో ఉండి వెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తున్నాం. కానీ కొంతమంది న బాధ్యత అనుకోని విదేశాల నుంచి లక్షలు ఖర్చు పెట్టుకొని వచ్చి ఓటేశారు..**

**ముందడుగు జాతీయం:**

కర్ణాటకలోని మండ్యలోని కలేనహళ్లికి చెందిన సోనిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి లండన్ నుంచి మండ్యకు రావడం హాట్ టాపిక్ అయ్యింది. కాలేనహళ్లిలో ఓటు వేసిన అనంతరం సోనిక ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి వెళ్లింది. లండన్ నుంచి ఓటు వెయ్యడానికి ఇంత దూరం ప్రయాణించిన సోనిక ఆమె మనసులోని మాటలు అందరిని ఆలోచించేలా చేస్తున్నాయి. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ ద్వారా కర్ణాటక రాష్ట్రంలో, దేశాభివృద్ధి కోసం ఉత్తమమైన అభ్యర్థిని ఎన్నుకోవాలని ప్రజలకు మనవి చేశారు. లండన్ నుంచి మండ్యకు వచ్చి ఓటు వెయ్యడానికి సోనికకు లక్షన్నర రూపాయలు ఖర్చు అయ్యిందని తెలుసుకుని స్థానికులు షాక్ అయ్యారు. తాను లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు లండన్ నుంచి వచ్చానని, ఇందుకోసం లక్షన్నర ఖర్చు చేశానని సోనిక తెలిపింది.



### ఆస్ట్రేలియా నుంచి

ఆస్ట్రేలియా నుండి ఓటు వేయండి దంపతులు వారి పిల్లలతో కలిసి బెంగళూరు రావడం హాట్ టాపిక్ అయ్యింది. ఓ వ్యక్తి అతని కుటుంబంతో సహా ఆస్ట్రేలియా నుండి బెంగళూరు వచ్చి దేశ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని బెంగళూరులో ఓటు వేశారు. విద్యారణ్యపురలోని తిండ్లుకు చెందిన సుధీంద్ర కులకర్ణి, ఆయన భార్య, పిల్లలతో కలిసి ఆస్ట్రేలియాలో స్థిరపడ్డాడు.

### దుబాయి నుంచి

సుధీంద్ర ఆయన భార్య విజయ మాల తిండ్లులోని తిండ్లులోని ఏపీసీ లేఅవుట్‌లో ఓటు వేశారు. వ్యాపారం నిమిత్తం చాలాకాలంగా దుబాయ్‌లో నివాసం ఉంటున్న అబ్దుల్ సుబాన్ ఓటు వేసేందుకు కోలార్‌కు వచ్చి ఓటు వేశారు. జీవిత అనే మహిళ కూడా దుబాయ్ నుంచి మంగళూరు వచ్చి తన ఓటు హక్కులను వినియోగించుకుంది. ఓటు వేయడానికి వేల కిలోమీటర్ల నుంచి వచ్చి ఓటు వేస్తున్నారు. అయితే ఇక్కడే ఉండి ఓటు వేయని ఎంతో మందికి ఇలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించారు

- ఇరాక్ పార్లమెంటులో ఆమోదించిన బిల్లు
- వ్యభిచారాన్ని ప్రోత్సాహించిన కఠిన చర్యలు

**ముందడుగు జాతీయం:**

ఇరాక్ పార్లమెంటులో స్వలింగ సంపర్కానికి సంబంధించిన చట్టాన్ని శనివారం నాడు ఆమోదించారు. ఇరాక్ పార్లమెంట్ స్వలింగ సంపర్కాన్ని నేరంగా పరిగణించింది. ఈ చట్టం ప్రకారం, స్వలింగ సంపర్కం కలిగి ఉన్న వారికి 15 సంవత్సరాల శిక్షను కూడా విధిస్తున్నట్లు ప్రకటించింది. ఇరాక్ పార్లమెంట్ మతపరమైన విలువల ఆధారంగా ఈ చట్టాన్ని ఆమోదించింది. ఇరాక్ పార్లమెంట్ కూడా వ్యభిచారంపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.



లెస్బియన్ కమ్యూనిటీ, పాశ్చాత్య దేశాలు ఇరాక్ యొక్క ఈ చట్టంపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేశాయి. ఇరాక్ తీసుకున్న ఈ నిర్ణయం పై అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇరాక్‌లో స్వలింగ సంపర్కాన్ని ప్రోత్సహించే వారు కూడా శిక్షించబడతారని ఆ దేశ పార్లమెంట్ వెల్లడించింది. ఈ నిర్ణయం పట్ల తీవ్ర స్థాయిలో ఆందోళనలు వ్యక్తం అవుతాయని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ మార్పు రాజ్యాంగ పరంగా రక్షించబడిన మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛలకు ముప్పు అని చెప్పుకొచ్చారు. అయితే, లెస్బియన్ కమ్యూనిటీ సభ్యులపై వివక్ష, హింస యొక్క చట్టబద్ధ గత కొన్ని సంవత్సరాలుగా ఇరాక్‌లో సమర్థవంతంగా విధిస్తుందని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పరిశోధకుడు రాజవ్ సాలిహి అన్నారు. ఇరాక్ తీసుకున్న ఈ నిర్ణయంపై హ్యూమన్ రైట్స్ వాచ్ సభ్యుడు సారా సంబర్ కూడా తీవ్రంగా ఖండించారు.

# హైదరాబాద్‌లో స్వర్ణమాల జ్యువెలర్స్ మొదటి షోరూం ప్రారంభం

**ముందడుగు హైదరాబాద్:**

ఆభరణాల పరిశ్రమలో పేరుగాంచిన స్వర్ణమాల జ్యువెలర్స్ హైదరాబాద్‌లోని మదీనాగూడలో తన మొదటి స్టోర్‌ను ప్రారంభించింది. ప్రముఖ టెలివిజన్ ప్రజెంటర్, నటి శ్రీముఖి ముఖ్య అతిథిగా హజరు కాగా స్వర్ణమాల జ్యువెలర్స్ డైరెక్టర్లు మహేష్ కుమార్, శరత్ బొగ్గరపు మరియు ఆర్ సి రాహుల్ సమక్షంలో ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. స్వర్ణమాల జ్యువెలర్స్ అసాధారణమైన బంగారం, వజ్రాలు మరియు వెండి ఆభరణాలను రూపొందించడంలో ప్రత్యేకత కలిగి ఉంది.



ఈ సందర్భంగా స్వర్ణమాల జ్యువెలర్స్ డైరెక్టర్ మహేశ్ కుమార్ మాట్లాడుతూ ఒ హైదరాబాద్‌లోని మదీనాగూడలో మా మొదటి స్టోర్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. కస్టమర్లకు నాణ్యమైన మరియు సరికొత్త ఉత్పత్తులను అందించడమే మా లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా 100 స్టోర్‌లను ప్రారంభిస్తున్నామని, రాబోయే 3 ఏళ్లలో మరిన్ని స్టోర్‌లను తెరవాలని ప్లాన్ చేస్తున్నాం.